# కంపెనీ వుద్యోగం

— బి. విద్యాసాగర్

ఒక ప్రముఖ దిన పత్రికలో ఒక రోజు ఒక ప్రకటన ప్రచురితమయింది అందులో ఈ విధంగా వుంది.

ఒక ప్రముఖ వాణిజ్య సంస్థలో ఈ దిగువ పేర్కొన్న వుద్యోగాలకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

మేనేజర్:- విద్యార్హతలు: గ్రాడ్యుయేట్ అయివుండాలి. బి. కాం. యం. కామ్. లకు ప్రాధాన్యత వుంటుంది.

అనుభవం:- లోగడ మరొక కంపెనీలో వుద్యోగంచేసినవారికి ప్రాధాన్యత యివ్వబడుతుంది.

జీతం:- రు. 600-20-800-25-1000

వయస్సు:- 30 సం॥ లోపు వుండాలి.

సేల్స్‌మేన్:- విద్యార్హతలు: కనీసం మెట్రిక్యులేషన్ ప్యాసయి వుండాలి గ్రాడ్యుయేట్‌కు ప్రాధాన్యత వుంటుంది.

జీతం:- రు. 250-10-350-15-500.

వయస్సు:- 25 సం॥ లోపు వుండాలి.

టైపిస్టు:- విద్యార్హతలు: మెట్రిక్యులేషన్ ప్యాసయి, టైప్‌రైటింగ్ పరీక్షలలో హైయర్ గ్రేడ్ ప్యాసయి వుండాలి.

జీతం:- రు. 200-10-300-15-450.

వయస్సు:- 25 సం॥లోపు.

దరఖాస్తులు అన్నీ 10 రూ పోస్టలు ఆర్డరు జతపరచి ఈ నెల 30వ తేదీలోగా ఈ క్రింది చిరునామాకు పంపాలి ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చుమీద ఇంటర్వ్యూకు హాజరవాలి, సెలక్టుఅయిన అభ్యర్థులు రు. 2000/- డిపాజిట్ కట్టాలి. పోస్టు ఖర్చు నెం. 1420.

ఈ ప్రకటనచూసి యెందరో నిరుద్యోగులు. దరఖాస్తులు పంపుకున్నారు. ఈ వుద్యోగం తమకే వస్తుందనే ఆశతో యెన్నో కలలు కన్నారు 10 రూ. పోస్టలు ఆర్డరుకొని దరఖాస్తులకు జతపరచి పంపారు. అన్ని దరఖాస్తులు ఆ కంపెనీకి చేరాయి. వారు పోస్టల్ ఆర్డర్ సొమ్ము వసూలు చేసుకుని, అభ్యర్థులు అందరకీ ఇంటర్వ్యూకి రమ్మని వుత్తరాలు వ్రాశారు ఆ వుత్తరాలు చూసుకుని, నిరుద్యోగులు అమితోత్సాహంతో, తమకిక వుద్యోగం వచ్చినట్లే భావించుకున్నారు. కొందరు అప్పుచేసి బొంబాయి ప్రయాణం అయ్యారు. కొందరు భార్య నగలు తాకట్టుపెట్టి, ఆ డబ్బుతో ఇంటర్వ్యూకి బయలుదేరారు.

అందరూ బొంబాయికి ఇంటర్వ్యూకి హాజరవడానికి చేరుకున్నారు. హోటల్స్‌లో దిగి, అంధేరిలో వున్న ఆ కంపెనీకి బస్సులో సరిగ్గా 4 గం॥ చేరుకున్నారు. ఇంటర్వ్యూ ప్రారంభం అయింది. ఒక్కొక్కరూ లోపలకు వెళ్ళి వస్తున్నారు. ఇంటర్వ్యూలో ప్రతి అభ్యర్థిని, సెలక్టు అయితే రు 2000/- డిపాజిట్ కట్టగలరాఅని అడుగుతున్నారు. కొందరు కట్టగలమని, కొందరు ఈ నిబంధన సడలించితే బాగుంటుందని అన్నారు. ఇది బాధ్యతతో కూడుకున్న వుద్యోగం. డబ్బుతో పని. అందువలన డిపాజిట్ కట్టించుకున్నాము. రోజూ వేలకొద్ది డబ్బు చేతిలో తిరుగుతూంటే యెక్కడయినా పొరపాట్లురావచ్చును కదా! అందుకే ఈ డిపాజిట్ అవసరం, బాంకులో కాషియర్ వుద్యోగంకావాలంటే డిపాజిట్ కట్టాలి. అలాగే నను కోండి! అని కంపెని వారు నచ్చ చెప్పారు.

ఇంటర్వ్యూకి వచ్చిన అభ్యర్థులు వాళ్ళు ఇంటర్వ్యూలైపోగానే కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. "చూడబోతే చిన్న కంపెనీ లాగా వుంది. జీతాలు సరిగా యివ్వగలరా! అదీగాక రు 2000/- డిపాజిట్ కట్టమంటున్నారు. అది జేబులో వేసుకుని పారిపోతారా యేమిటి!" అన్నాడు వొకడు.

"నాకు అనుమానంగా వుందండి. కంపెనీ చూడబోతే చిన్నది. ఈ డిపాజిట్ డబ్బు చేతిలో పడగానే పారిపోతాడని నా అనుమానం. పోస్టు బాక్సు నెంబరు 1420 కాదు 420. అన్నాడు మరొకడు.

"ఎందుకయినా మంచిది! పోలీసులకు కంప్లయింట్ యిస్తే, వాళ్ళ సంగతేమిటో తెలిసిపోతుంది" అన్నాడు వొకడు.

అంతా సమావేశమయి, తొందరపడి డిపాజిట్ కట్టకూడదని నిర్ణయించుకున్నారు. పోలీసులకు రిపోర్టు యిచ్చారు.

(18వ పుటలో)

# ఆరోగ్య సాధనకు పరుగు చికిత్స

—స్టీవెన్టెంక్‌మన్

పగలంతా పనిచేసి, ఒళ్లంతా పులిసి, అలిసివున్నప్పుడు పడకకుర్చీలో చేర బడి రేడియో వినడమో, పేపరు చదవ డమో చేస్తూంటారు. అది పద్ధతికాదు.

"మరేంచెయ్యాలి?" — అని అడు గుతావు, నువ్వు.

పంచె బిగించికట్టి ఇంటిచుట్టూ పరు గెత్తు అదీ నువ్వు చెయ్యవలసిన పని. నవ్వొస్తూందా? నవ్వకు.

ఇది నా మాట అనుకోకు. శాస్త్ర వేత్తలు ఖండితంగా చెప్పిన మాట ఇది.

యూక్రెనియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ థియొరెటికల్ ఫిజిక్సులో పని— విశ్రాంతిలో శరీర వ్యాయామం గురించి ఏడు దేశాల ప్రతినిధుల సమావేశం జరిగింది.

40 మంది ప్రొఫెసర్లు నూరుమంది నిపుణులు ఈ నిర్ణయాలకు వచ్చేరు

పని చేసుకొనేటప్పుడు మధ్య మధ్య కొద్దిసేపు శరీరాన్ని తాజాగా వుంచే వ్యాయామంచేస్తే మంచిది.

రోజంతా డ్రాయింగ్ బోర్డువద్ద పనిచేసిన డ్రాఫ్ట్స్‌మన్ సాయంకాలం కూర్చు టాడు. విశ్రాంతి తీసుకొంటు న్నానని అతని భావం. కాని, అలసట పేరుకుని బాధపడుతున్నాననుకోడు.

విశ్రాంతి అవసరంలేని అంగాలకు కూడా విశ్రాంతి నిస్తాడు కండరాలు, గుండెకాయ ఊపిరితిత్తులకు కదలక కావాలి కాని వాటికది దొరకదు.

పనిభారం వలన ఏర్పడిన చికాకును తొలగించడానికి క్రియాన్వితమైన విశ్రాంతి కావాలి.

ఆటలు, శరీర వ్యాయామం— ఇవి మామూలు.

చికాకును పూర్తిగా పోగొట్టేది పరుగు

శరీర దార్ఢ్యాన్ని కలిగించే ఆటలు చాల వుపయోగకరం. వానిలో పరుగు చాలతేలికఅని సమావేశంలో పాల్గొన్న నిపుణులు అభిప్రాయం తెలిపారు.

జాగ్రత్తగా, క్రమబద్ధంగా పరు గెత్తడం, గుండెకూ, రక్తప్రసరణకూ చాల మంచిది ★

# కంపెనీ - వుద్యోగం

(8వ పుట నుండి)

పోలీసులకు రిపోర్టు అందగానే, వారు అంధేరి వచ్చి కనుక్కుంటే, ఆ కంపెనీ నమ్మకం అయింది కాదని, ఈ వుద్యోగాల ప్రకటన వాళ్ళ పొట్ట నింపుకోవడానికి వేసిన ఎత్తు అని తెలిసింది. ఆ ప్రకటన యిచ్చిన వ్యక్తి లోగడ వొక బ్యాంకును దోచుకున్నా డని, ఎన్నో దొంగతనాలు చేసి లోగడ వొకసారి శిక్ష అనుభవించాడని తెలిసి, వెంటనే అతనిని అరెస్టుచేశారు

ఉద్యోగం లేకపోతే పోయింది. టోపీ పడకుండా బయట పడ్డామనే సంతోషంతో అభ్యర్థులు అంతా తమ స్వగ్రామాలకు తిరుగు ప్రయాణం అయారు. నిరుద్యోగుల సంఖ్య నానా టికీ పెరిగిపోతున్న ఈ దేశంలో, వుద్యోగాలు యిస్తామనే ఆశ చూపి ప్రజలను మోసం చేసే యిలాంటి వ్యక్తులు దేశంలో కొందరు వున్నారు. ఉద్యోగం యిస్తామంటే, డిపాజిట్ కట్టడానికి కూడా నిరుద్యోగులు సిద్ధంగా వున్నారని వారి ఆలోచన.

(ఇది యదార్థ గాథ. ఇలాంటి మోసం వొకటి జరిగినట్లు పేపర్లో పడింది—రచయిత) ★

# ప్రకటన

మహారాజశ్రీ గుంటూరు

IV A డి॥ మునసబు కోర్టులో

O. S. No. 38/1971

వాకా అంకిరెడ్డి ... వాది

Vs.

కొండ్లగుంట వెంకటసుబ్బారెడ్డి సన్ ఆఫ్ అంకిరెడ్డి నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకా దుత్తలూరు

... ప్రతివాద్లు

వాదివేర ప్రతివాది ది 11-1-68 తేదిన వ్రాయించియిచ్చిన ప్రాంసరీ నోటు తాలూకు అసలుఫాయిదాలు రు 1362-00 లు మొత్తమునకు వాది ప్రతివాదిమీద నెంబరు ద్వారా దావా దాఖలుచేయగా ప్రతివాద్కి దావా నోటీసులు ఎన్నిసార్లు పోస్టుద్వారాను కోర్టు ద్వారాను పంపిననూ జారీ కానందున కోర్టువారు ప్రతివాద్కి జారీకావాలన్ని దావా నోటీసును చుక్కాని పేపరులో ప్రచురణచేయు టకు ఆర్డరువేసి ది 18-4-72 తేదీకి వాయిదావేశినారు గనుక ఆక్షేపణ ఉన్నచో ప్రతివాది వాయిదా రోజున హాజరయి కోర్టువారికి మనవిచేసుకోన వలసినది. లేనియెడల ప్రతివాదిని ఎక్సు పార్టి చేసి ప్రతివాది పరోక్షమందు విచారించి తీర్మానించెదరని తెలియ చేయటమైనది

టి. అర్జునరావు
వాది అడ్వొకేటు